ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వరద బాధితులకు రాష్ట్ర ప్ భుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు.
2. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరమగ్గాల క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు.
3. మహబూబాబాద్ జిల్లాలో వర్షం కారణంగా నాలుగు చోట్ల దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌లను దక్షిణ మధ్య రైల్వే ఈరోజు పునరుద్ధరించింది. విజయవాడ – హైదరాబాద్ మధ్య రాకపోకలు యధావిధిగా ప్రారంభమయ్యాయి.
4. వివిధ సేవల కోసం నోటరీలు, ప్రభుత్వానికి మధ్య పనిచేసే కొత్త ఆన్ లైన్ నోటరి పోర్టల్ ను కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ఈరోజు ప్రారంభించారు.

జూపల్లి కృష్ణారావు

వరద బాధితులకు రాష్ట్ర ప్ భుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని , ఎవరూ అధైర్యపడవద్దని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా అతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధిలోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముంపుబారిన పడ్డ పంట పొలాలు ,కోతకు గురైన రోడ్లను, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. PTC

**బండి సంజయ్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరమగ్గాల క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ను , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు. దీంతోపాటు జాతీయ చేనేత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేతన్నల కు అవసరమైన ముడి సరుకు డిపో (యార్న్ డిపో) ను ఏర్పాటు చేయాలని వి జ్ఞప్తి చేశారు. ముడిసరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని కోరారు . ఈరోజు కొత్త ఢిల్లీలో గిరిరాజ్ సింగ్ ను కలిసిన బండి సంజయ్ ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**TRAIN:**

మహబూబాబాద్ జిల్లాలో వర్షం కారణంగా నాలుగు చోట్ల దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌లను పునరుద్ధరించారు. నాలుగు రోజుల తర్వాత విజయవాడ-హైదరాబాద్ మధ్య రైళ్ల రాకపోకలను పునరుద్ధరించినట్లు రైల్వే అధికారులు ఆకాశవాణికి తెలిపారు. ఈ మరమ్మతులు పూర్తయిన తర్వాత ఇప్పుడు ఈ మార్గంలో రైళ్లు నడుస్తున్నాయి. ట్రయల్ రన్‌లో భాగంగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ విజయవాడ నుంచి బయలుదేరి గుంటూరు , విజయవాడ, వరంగల్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకుంటోంది. ఇంటికన్నె-కే-సముద్రం మధ్య ట్రాక్‌పై పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, ఈ రాత్రికి పునరుద్ధరణ పనులు ముగుస్తాయని అధికారులు తెలిపారు.

**MSL**

**జిల్లా అభివృద్ధి సమీక్ష**

మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈరోజు విద్య , ఆరోగ్య, పంచాయతీ, మున్సిపల్, వ్యవసాయ, ఆర్ అండ్ బి , ఇరిగేషన్, విద్యుత్, తదితర శాఖలపై రాష్ట్ర వైద్య ,

ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామేదర రాజనర్సింహ మాట్లాడుతూ... తెలంగాణ అంటే భూ పోరాటాల చరిత్ర అని , భూ పరిష్కారాలకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారన్నారు.

పిటిసి, మెదక్

**జైనూర్ లో ఉద్రిక్తత**

ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండల పరిధిలో రాఖీ పౌర్ణమి నాడు ఆదివాసి మహిళపై మైనారిటీ యువకుడు హత్యాచార యత్నం చేసినందుకు నిరసగా ఆదివాసి సంఘాలు ఇచ్చిన జైనూర్, సిర్పూర్ యు, లింగాపూర్ మండలాల బంధు పిలుపు ఈరోజు ఉద్రిక్తంగా మారింది. నిరసనకారులు నిందితుడు ఇంటిపై దాడి చేసి ఇంటిని తగలబెట్టారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డివి శ్రీనివాసరావు , ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య , జైనూరు ఇన్స్పెక్టర్ రమేష్ పరిస్థితి అదుపులోకి తేచారు.

PTC

**HYDRAA:**

ఆక్రమణల పేరుతో హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తూ ఎవరైనా ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తే జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పరిరక్షణ సంస్థ (హైడ్రా) కమిషనర్ ఎవి రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో కొంతమంది బిల్డర్ల వద్దకు వస్తున్నారని , వారి నిర్మాణాలు FTL లేదా చెరువు ప్రాంతాల బఫర్ జోన్‌లో ఉన్నాయని బ్లాక్ మెయిల్ చేస్తూ హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారిని నమ్మవద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

**PN**

**BRS:**

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద బాధితుల ను ఆదుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఎంపి లు ఒక నెల జీతం విరాళంగా ఇస్తున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఈమేరకు నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి టి. హరీష్ రావు ప్రకటించారు. వరద సహాయక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, భూరీ విరాళాలు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ నాయకత్వం విజ్ఞప్తి చేసింది.

**PN**

**MAOIST:**

మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ అలియాస్ దాదా రాందేవ్ అలియాస్ రణధీర్ ఛత్తీస్‌గఢ్‌లో నిన్న పోలీసు బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో హతమయ్యాడు. ఆయన తలపై 25 లక్షల రూపాయల నజరాన ఉంది. మాచర్ల ఏసోబు (మావోయిస్ట్) పార్టీ సెంట్రల్ మిలిటరీ కి, మహారాష్ట్ర-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులకు ఇన్‌ఛార్జ్ గా ఉన్నారు. హన్మకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన ఆయన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. 1980లో మావోయిస్టు ఉద్యమంలో చేరి మావోయిస్టు సెంట్రల్ కమిటీలో కీలక స్థానానికి చేరుకుని ప్రముఖంగా ఎదిగారు.

**DESK**

**NOTARY PORTAL:**

వివిధ సేవల కోసం నోటరీలు, ప్రభుత్వానికి మధ్య పనిచేసే కొత్త ఆన్ లైన్ నోటరి పోర్టల్ ను కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేఘ్వాల్ మాట్లాడుతూ... డిజిటల్ ఇండియా లక్ష్యం దిశగా కాగిత రహిత , ముఖ రహిత , సమర్థవంతమైన వ్యవస్థను అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. ఈ పోర్టల్‌ను యూజర్ ఫ్రెండ్లీ పద్ధతిలో రూపొందించామని , నోటరీలకు, ప్రజలకు

ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. నోటరీగా నియామకం కోసం దరఖాస్తుల సమర్పణ , ప్రాక్టీస్ సర్టిఫికెట్ల జారీ , పునరుద్ధరణ , ప్రాక్టీస్ ఏరియా మార్పు , వార్షిక రిటర్న్‌ల సమర్పణ వంటి వివిధ సేవల కోసం ఈ నోటరీ పోర్టల్ నోటరీలు , ప్రభుత్వానికి మధ్య ఇంటర్‌ఫేస్ గా సేవలందిస్తుంది.

NSD

**WEATHER:**

తెలంగాణలోని కొమరం భీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో రాగల 24 గంటల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇదే సమయంలో రాష్ట్రంలోని ఆదిలాబాద్ , కొమరంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాలు, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కొన్నిచోట్ల ఉరుములు , మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు ఉధృతంగా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం , నిజామాబాద్, సిద్ధిపేటలో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు , నిజామాబాద్, సిద్ధిపేటలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిశాయి.

**PN**

**KARIMNAGAR:**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టుకు విపరీతంగా ఇన్ ఫ్లో వస్తుండటంతో లోయర్ మానేర్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు. ఎల్ఎమ్‌డి దిగువన ఉన్న మా నేర్ నది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలలో నివసించే ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు . నది దగ్గరకు వెళ్లవద్దని కోరారు.

**PTC, KMN**

**BHADRACHALAM:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటడంతో ఎగువ ప్రాంతాల నుంచి గోదావరిలోకి భారీగా ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. ఈ మధ్యాహ్నం నీటిమట్టం మొదటి హెచ్చరిక స్థాయి 43 అడుగులకు చేరుకుంది. నది ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను పాటించాలని పోలీస్ సూపరింటెండెంట్ బి రోహిత్ రాజు విజ్ఞప్తి చేశారు. చెర్ల వద్ద ఉన్న తాలిపేరు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఆరు గేట్లను ఎత్తివేసి అదనపు నీటిని విడుదల చేశారు.

**PTC, BKG/KMM**

**ADVISORY:**

భారీ వర్ష సూచన కారణంగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఈ రోజు నుండి ప్రజలు అనుసరించాల్సిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ముఖ్యంగా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని , అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు.

**PN**

**ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటి**

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కలుసుకున్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలు సుకుని వినాయక చవితి వేడుకుల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ... వినాయక చవితి రోజు మధ్యాహ్నం 3 గంటలకు గవర్నర్ ఖైరతాబాద్ వినాయక పూజలో పాల్గొననున్నట్టు తెలిపారు. దాని కంటే ముందు ఉదయం 11 గంటలకు జరిగే మొదటి పూజలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని , ఆయనతో పాటు పలువురు మంత్రులు కూడా విచ్చేస్తారని దానం నాగేందర్ తెలిపారు.

HYD-PTC

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th SEPT, 2024**

**SDP: HR**



**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally and Mulugu districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report that thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam and Mahabubabad districts of the State during the same period. Southwest monsoon has been vigorous in Telangana. Very heavy rainfall occurred at isolated places in Bhadradri Kothagudem, Nizamabad, Siddipet and Heavy rainfall occurred at a few places in Nizamabad & Siddipet and at isolated places in Jogulamba Gadwal, Karimnagar, Komaram Bheem, Nirmal, Peddapalli, Rangareddy, Sangareddy and Suryapet districts of the State during the last 24 hours, the report added. PN 12

**BRS:** Bharat Rashtra Samithi (BRS) has announced that its MLAs, MLCs and MPs will donate one month’s salary to flood victims fund across the State and support flood relief efforts. The decision was taken by party president and former Chief Minister Chandrashekhar Rao. This was announced by senior leader and former Minister T Harish Rao today. The BRS leadership also urged the party cadre to actively participate in ongoing rescue and relief operations. Additionally, they have been asked to make generous donations to help the needy. PN 7

**TGSRTC:** To reduce the financial burden of passengers traveling between the two Telugu States in view of the heavy rains and flood situation, the Telangana State Road Transport Corporation (TGSRTC) has decided to provide a 10 per cent discount on Hyderabad-Vijayawada route on all the Rajdhani AC and Super Luxury buses. RTC officials said that since Hyderabad – Vijayawada route is witnessing heavy passenger traffic, particularly during the weekends, it was decided to provide discounts on certain high-end services with the intention of reducing their financial burden. This concession is applicable from Hyderabad up to Vijayawada and vice-versa. TGSRTC officials said corporation was already providing concessions to passengers who make advance reservations. PN 10

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th SEPT, 2024**

**SDP: HR**

**BHADRACHALAM:** Water level in Godavari river has crossed the first warning level at Bhadrachalam in Bhadradri Kothagudem district, with heavy inflows coming into the river from upper reaches. The water level touched the first warning level of 43 feet this afternoon. Superintendent of Police B Rohith Raju has appealed to people in the villages on the banks of the river to be alert and follow directions from officials. Officials have lifted six gates of Taliperu medium irrigation project at Cherla to discharge excess water. Similarly, officials lifted six gates of Kinnerasani project in Paloncha mandal. Burgampad tahsildar Mujahid asked farmers and shepherds to be alert and not cross the river. Kothagudem, district Collector Jitesh V Patil declared half-day schools from today onwards in the wake of rains. Meanwhile, Khammam District Collector Muzammil Khan declared holidays for government, aided and private educational institutions in view of forecast of heavy rains in the district till Friday and cautioned any violation of the orders would attract strict action. PTCs/BKG/KMM 14

**KARIMNAGAR**: Irrigation department officials have decided to release water from the Lower Manair Dam (LMD) since the project was getting copious inflows following heavy rainfall during the last few days. Officials have alerted people residing in the villages of the Manair river catchment areas downstream of the LMD and asked them not to venture near the river. In a statement, Executive Engineer (EE) Nagabushana Rao said it is likely that water from the LMD will be released by lifting the flood gates as the project was receiving heavy inflows following the downpour in the reservoir's catchment area as well as in north Telangana during the last few days. The EE advised fishermen, shepherds and farmers not to venture near the river. PTC/KMN 10

**ADVISORY:** Greater Hyderabad Municipal Corporation has issued guidelines for the public to follow from today due to heavy rainfall forecast. The public was advised to stay indoors, especially during heavy downpours, and to avoid venturing out unless necessary. The GHMC has cautioned residents against taking shelter under trees and urged them to avoid traveling to waterlogged areas. Emergency teams will be on alert to address any issues during crisis and people can contact control room at 040-21111111 or the Disaster Response Force (DRF) at 9000113667. PN 9



**TSDCA:** The Telangana State Drug Control Administration (TSDCA) has urged drug stores and hospitals with attached pharmacies to sell the Pregabalin drug only with a prescription from a Registered Medical Practitioner (RMP).The details of

the sale of Pregabalin must be recorded in a prescription register at the time of supply. DG Drug Control, VB Kamalasan Reddy said. The TSDCA said Pregabalin is an approved drug in India for the management of diabetic neuropathy and fibromyalgia syndrome. PN 8

**HYDRAA:** Hyderabad Disaster Response and Assets Protection Agency (HYDRAA) Commissioner AV Ranganath warned stern action, including jail punishment, if any person extorted money from people after threatening them that complaints would be lodged with the HYDRAA in the name of encroachments. In a statement today, the HYDRAA commissioner said few people in the guise of social activists were approaching builders and blackmailing that their structures were on Full Tank Level or buffer zone of lake areas and threatening that complaints would be lodged with HYDRAA. The HYDRAA Commissioner Ranganath said urged people not to believe such people. PN 9

**TRAIN:** Train services between Hyderabad and Vijayawada was restored today after restoration of track at Intikanna railway station in Mahabubabad district which was damaged due to rains. As part of a trial run, the officials made to run Golconda train from Vijayawada to Hyderabad. Up line track was restored and down line track to be restored and fit certificate may be given by night. Normal traffic will resume after total restoration, a statement from SCR said. **PTC/MBBD** 5

**MAOIST:** Top Maoist leader Macherla Esobu alias Jagan alias Dada Randev alias Randhir carrying a cash reward of 25 lakh rupees on his head was killed in an exchange of fire with police forces in Chhattisgarh yesterday. Randev was in-charge of the CPI (Maoist) Party central military and Maharashtra-Chhattisgarh border. He was Dandakaranya Special Zonal Committee member and hails from Tekulagudem village of Kazipet mandal in Hanamkonda district. He joined Maoist movement in 1980 and rose to prominence reaching a key position in Maoist Central Committee. Dantewada Superintendent of Police, Gaurav Rai, said Randev was survived by three children. DESK 9



**MUSI**: Musi river was flowing over a low level bridge at Sangem village of Valigonda mandal in the Yadadri Bhongir district following torrential rains in the State. The over flowing of the musi river led to disruption of road connection between Bollepally and Sangem. As a precautionary measure, the police setup barricades at both sides of the low level bridge not allowing the vehicles on

Bollepally-Sangam road. Officials lifted four crest gates of Musi project releasing the water to the downstream. PTC/YBG 7

**NOTARY PORTAL:** Union Minister for Law and Justice, Arjun Ram Meghwal, launched the new Notary Portal in New Delhi. Addressing the occasion, Meghwal hailed launch of dedicated Notary Portal as an important step forward towards providing a paperless, faceless and efficient system a step towards the goal of digital India. The Minister further said that this portal has been made in a user-friendly manner and will help the Notaries and the public. The Notary Portal provides an online interface between the notaries and the Government for various services like submission of applications for appointment as notaries, issuance and renewal of Certificates of Practice among other services. With the launch of the Notary Portal, the Central Notaries will not be required to submit applications and requests in physical mode.

**HEADLINES**

1. Union Minister for Law and Justice launches the new Notary Portal. An online interface between the notaries and the Government for various services.
2. Train services between Hyderabad and Vijayawada was restored today after four days.
3. Bharat Rashtra Samithi (BRS) MLAs, MLCs and MPs to donate one month's salary to flood victims fund across the State and support flood relief efforts.
4. Top Maoist leader Macherla Esobu alias Jagan carrying a cash reward of 25 lakh rupees on his head was killed in an exchange of fire with police forces in Chhattisgarh yesterday.
5. Heavy rain is likely to occur at isolated places in Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally and Mulugu districts of Telangana during the next 24 hours.



**Rail Restoration:** Train services between Hyderabad and Vijayawada was restored today after four days. The railway authorities informed Akashvani that the train services between Vijayawada and Hyderabad resumed after four days. As part of the trial run, the Golconda Express departed from Vijayawada and is en route to Hyderabad via Guntur, Vijayawada, and Warangal. The officials further informed

that the restoration works on tracks between Intekanne and Ke-samudram are underway and expected to be restored by this night. An upline track fit given and empty train was run and passed the location. Regarding down line. it is expected track fit given later today. --_MSL 9

**-**

**ORDER**

NOTARY PORTAL – RAIL RESTORATION - BRS — HYDRAA -

**BREAK**

MAOIST - BHADRACHALAM - KARIMNAGAR – MUSI - TGSRTC — ADVISORY - TSDCA – WEATHER – OTHER ITEMS IF ANY….